ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు..

సాయికృష్ణారెడ్డి (ఫైల్)

కుత్బుల్లాపూర్, నవంబర్ 2: అతిగా మద్యం సేవించి ద్విచక్రవాహనంపై వేగంగా వెళ్లి ముందున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఓంసాయికాలనీ గాయత్రీనగర్‌లో నివాసం ఉంటున్న అన్న వరం సాయికృష్ణారెడ్డి(24) శనివారం తెల్లవారుజామున గాయత్రీనగర్ నుంచి అల్వాల్ వైపునకు వెళ్తుండగా మార్గమధ్యలో వెన్నెలగడ్డ చెరువు సమీపంలో ఉన్న పోచమ్మదేవాలయం వద్ద ఉన్న టర్నింగ్‌లో అతివేగంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోయింది. ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం తలకు బలంగా తాకడంతో తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన 108కి సమాచారం అందించారు. సుచిత్ర లోని రష్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా మృతుడు అప్పటికే పుల్‌గా మద్యం సేవించి ఉన్నాడని, తన వెనకాల మరో స్నేహితుడు కూడా ఉన్నాడని, అతడు స్వల్పగాయాలతో బయటపడినట్లు సమాచారం. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, నవంబర్ 2: అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని జహీరానగర్‌లో నివాసం ఉంటున్న ఎండీ.తాహెర్ హుస్సేన్(54) అనే వ్యక్తి గ్యాస్ స్టవ్ రిపేరింగ్ చేస్తుంటాడు. కొంతకాలంగా అక్రమంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లనుంచి మినీ సిలిండర్లలోకి అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు జరిపారు. ప్రమాదకరమైన రీతిలో గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిర్వాహకుడు తాహెర్ హుస్సేన్ వద్ద నుంచి 7 హెచ్‌పీ సిలిండర్లు, 2 మినీ సిలిండర్లు, 7 ఖాళీ సిలిండర్లు, రీఫిల్లింగ్ కిట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై 318(4) బీఎన్ఎస్‌తో పాటు 7 ఆఫ్ ఈసీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చెట్టు కొమ్మలు కొడుతుండగా...

బిట్స్ పిలానీ క్యాంపస్‌లో వ్యక్తి మృతి

జవహర్‌నగర్, నవంబర్ 2: చెట్టు కొమ్మలు కొడుతుండగా... ప్రమాదవశాత్తు కొమ్మలు మీదపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి.. బిట్స్‌పిలానీ క్యాంపస్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... తూముకుంట మున్సిపాలిటీలో కొప్పిశెట్టి పట్టాభి రామయ్య, భార్య ఝాన్సీ, పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. పట్టాభి రామయ్య(36) జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో ఆక్యుపేషన్ గార్డెన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం విధులకు వెళ్లిన పట్టాభిరామయ్య సాయంత్రానికి ఇంటికి రాలేదు. దీంతో భార్య ఝాన్సీ పట్టాభిరామయ్యతో పాటు మంగాయమ్మ కూడా అతడి బైక్‌పై నిత్యం పనికి వెళ్లేది. పట్టాభి రామయ్య కోసం ఆమెను సంప్రదించగా తనకు తెలియదని చెప్పింది. అతడికి ఫోన్ చేయగా ఎంతకు స్పందించకపోవడంతో వెంటనే బిట్స్‌పిలానీలోని డీ బ్లాక్ వద్దకు వెళ్లి చూడగా చెట్టు కొమ్మలు మీద పడి తలకు గాయాలతో కనిపించాడు. వెంటనే పట్టాభిరామయ్యను మేడ్చల్‌లోని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ మేరకు భార్య ఝాన్సీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పార్కు చేసిన కారులో మంటలు

ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలు

చర్లపల్లి, నవంబర్ 2 : పార్కు చేసిన కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కారు దగ్ధమై ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చర్లపల్లి డివిజన్ వెంకట్‌రెడ్డినగర్‌లో నివాసముండే దశరథ్ తన ఇంటిని కిరాయికి ఇచ్చాడు. కాగా శుక్రవారం రాత్రి ఇంట్లో కిరాయికి ఉండే వాళ్ల పిల్లలు జశ్విత(4), మహేశ్వరి(6) ఇంటి వద్ద ఆడుకుంటుండగా కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రక్కనే ఉన్న చిన్నారులకు మంటలు అంటుకున్నాయి. దీంతో స్థానికులు గమనించి చర్లపల్లి పోలీసులకు, అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న వారు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం తీవ్రంగా గాయపడిన చిన్నారులను దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మ్యారేజ్ బ్యూరో ముసుగులో వ్యభిచారం

ఖైరతాబాద్, నవంబర్ 2 : మ్యారేజ్ బ్యూరో ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న వారిపై ఖైరతాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఖైరతాబాద్‌కు చెందిన అయేషా సిద్ధిఖా (48) షాదాన్ కాలేజ్ రోడ్‌లోని ఓ ఇంటిలో మ్యారేజ్ బ్యూరో పేరిట కొంతకాలంగా వ్యభిచారం నిర్వహిస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన యువతులతో విటులను ఆకర్షిస్తూ వ్యాపారం చేస్తోంది. పక్కా సమాచారంతో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్, ఖైరతాబాద్ పోలీసులు ఆ గృహంపై దాడి చేసి ప్రధాన నిర్వాహకురాలితో పాటు విటులు కేసముద్రానికి చెందిన బానోతు వీరు (46), రాజేందర్‌నగర్‌కు చెందిన షేక్ సిహాబ్ (21), మహ్మద్ సులేమాన్ (21), టోలిచౌకీకి చెందిన మహ్మద్ నిజాముద్దీన్ (34)ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్, కండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విగ్రహ ధ్వంసం కేసులో నిందితుడి రిమాండ్

సిటీబ్యూరో, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసమైన కేసులో నిందితుడిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేసి, శనివారం రిమాండ్‌కు తరలించారు. సీసీఎస్ ఏసీపీ జె.విజయ సారధి కథనం ప్రకారం... మహారాష్ట్రకు చెందిన సల్మాన్ సలీమ్ ఠాకూర్ సికింద్రాబాద్‌లోని మెట్రోపొలిస్ హోటల్‌లో నిర్వహిస్తున్న ఇంగ్లిష్ హౌస్ అకాడమికి హాజరయ్యేందుకు ఇటీవల నగరానికి వచ్చాడు. అయితే గత నెల 14న తెల్లవారుజామున 4.31గంటల సమయంలో సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలోకి చొరబడిన సల్మాన్ గర్భాలయం తాలాలు పగులగొట్టి లోపల ఉన్న ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. ఇది గమనించిన భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. వారిని చూసి అక్కడి నుంచి పరారయ్యేందుకు యత్నించిన నిందితుడిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. భక్తుల దాడిలో గాయపడిన నిందితుడిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అయితే నిందితుడు పూర్తిగా కోలుకోవడంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా గతంలో కూడా నిందితుడు ముంబయిలో ఇలాంటి దాడులకు పాల్పడిన ఘటనల్లో పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ప్రజలు ఎలాంటి పుకార్లను నమ్మవద్దని, శాంతి భద్రతలకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

కొడుకును కరిచిందని

శునకాన్ని చంపిన తండ్రి

అబిడ్స్, నవంబర్ 2: తన కొడుకును శునకం కరిచిందని ఆగ్రహానికి లోనైన తండ్రి దాన్ని చితకబాదడంతో పాటు భవనంపై నుంచి కింద పడేసి కిరాతకంగా చంపాడు. ఈ ఘటన షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జుమ్మెరాత్ బజార్ దేవీనగర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎస్ఐ జి.రాజేశ్వరరెడ్డి కథనం ప్రకారం... జుమ్మెరాత్‌బజార్ దేవీనగర్ ప్రాంతంలో నివాసముండే మల్లమ్మ ఓ శునకాన్ని పెంచుకుంటోంది. కాగా అదే ప్రాంతానికి చెందిన సత్తులు కుమారులు మల్లమ్మకు చెందిన శునకంపై పటాకులు పేల్చడంతో అది బాబును కరిచింది. ఈ విషయం తెలుసుకున్న సత్తులు ఆగ్రహంతో ఊగిపోతూ శునకాన్ని కర్రతో చితకబాదాడు. స్థానికులు అడ్డుకున్నా వినకుండా కొట్టడంతో పాటు భవనం పై అంతస్తు నుంచి కింద పడేసి కిరాతకంగా హతమార్చాడు. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మల్లమ్మ షాహినాయత్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 2: ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో యువతి మృతి చెందింది. ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఉప్పల్ ఆదర్శనగర్‌కు చెందిన రోహిత (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. రోహిత శనివారం ఉదయం మెట్టుగూడ వైపు నుంచి ఉప్పల్ వైపు తన ద్విచక్రవాహనం పై వెళ్తోంది. తార్నాక జంక్షన్ దాటి, రిలయన్స్ స్మార్ట్‌బజార్ ముందునుంచి వెళ్తుండగా కోఠి నుంచి కుషాయిగూడకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ క్రమంలో రోహిత బస్సు చక్రాల కింద పడింది. ప్రమాదంలో యువతి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా..

మేడ్చల్, నవంబర్ 2 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..మేడ్చల్ మండల పరిధిలోని మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డబిల్‌పురం అఖిల్(28) మేడ్చల్ పట్టణంలోని ప్రొఫెషనల్ కొరియర్‌లో పని చేస్తున్నాడు. ప్రతి రోజు గ్రామం నుంచి విధులకు వచ్చి వెళ్తుంటాడు. శుక్రవారం రాత్రి విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తుండగా మార్గమధ్యలో అత్వెల్లికి సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన అఖిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

kotak కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 27-BKC, C-27, G బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబాయి-400 051.

శాఖ కార్యాలయం: ప్రాంతీయ కార్యాలయం: # 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన ప్రకటన

బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 ప్రకారం బ్యాంకింగ్ కంపెనీ అయిన **కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు దాని **నమోదిత కార్యాలయం 27 BKC, C27, G బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబాయి-400 051** వద్ద కలిగి మరియు దాని **బ్రాంచ్ కార్యాలయం మరియు ప్రాంతీయ కార్యాలయం: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082** వద్ద కలిగినవారు (ఇకమీదట **"బ్యాంక్/KMBL"**గా పిలువబడుతుంది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నియమితులైన వారు ఇందుమూలంగా దిగువ నోటీస్ మీకు జారీ చేస్తున్నారు.

ఈ నోటీస్ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం జారీ చేయబడినది.

వినియోగదారు పేరు (రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) రుణ ఖాతా నెం.లతో	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయి మొత్తం	తనఖాపెట్టిన ఆస్తి వివరణ
లోన్ అకౌంట్ నెం. HF39120671 CRN నెం. 609630328 **1. శ్రీ షేక్ సాజిద్ షరీఫ్,** తండ్రి శ్రీ హుస్సేన్ షరీఫ్ నబి ఆలి, 8-6-306, శ్రీనివాసపురం కాలనీ, గవర్నమెంట్ హాస్పిటల్ సమీపాన, వనస్థలిపురం, హైదరాబాద్-500070 **మరియు 1. శ్రీ షేక్ సాజిద్ షరీఫ్,** C/o. 12A04 DAMAC, XL టవర్ బిజినెస్ బే, దుబాయి-91993. **మరియు 1. శ్రీ షేక్ సాజిద్ షరీఫ్,** తండ్రి శ్రీ హుస్సేన్ షరీఫ్ నబి ఆలి, విల్లానెం.45, ప్రెస్టన్ అన్నిత అమారి, కొల్లూర్ (గ్రామం), రామచంద్రాపురం (మం), హైదరాబాద్-502300 (రుణగ్రహీత). **2. శ్రీమతి యాస్మిన్ సయిద, భర్త షేక్ సాజిద్ షరీఫ్,** 12-13-385, మాధురి అపార్ట్‌మెంట్స్, తార్నాక, హైదరాబాద్-500017 (సహ-రుణగ్రహీత) **2. శ్రీ తలమర్ల సాయెద రసూల్ సాహబ్ తండ్రి టి.దస్తగిర్ సాహబ్,** 12-13-385, మాధురి అపార్ట్‌మెంట్స్, తార్నాక, హైదరాబాద్-500017 (సహరుణగ్రహీత/హామీదారు/POA హోల్డర్)	**తేదీ: 17-అక్టోబర్-2024 NPA తేదీ: 08-అక్టోబర్-2024 17-అక్టోబర్-2024 నాటికి రూ. 2,39,11,919.85/-** (రెండు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల పదకొండు వేల తొమ్మిది వందల పందొమ్మిది రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)	**తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు:** కొల్లూర్ గ్రామం, రామచంద్రాపురం మండలం, తెల్లాపూర్ సిటి మున్సిపల్ పరిధి, సంగారెడ్డి జిల్లా వద్ద గల "ప్రెస్టన్ అన్నిత అమారి" పేరున గల వెంచర్ సర్వేనెం.222/ఎ, 223, 224 మరియు 225లో ఆర్‌ఓసితో కవర్ చేయబడిన రూఫ్ 3916 చ.అ.బిల్టప్ ఏరియాతో 292.6 చ.మీ.కు సమానమైన 350 చ.గజాలు విస్తీర్ణం, నెం.45 కలిగిన ప్లాట్‌పై నిర్మించబడిన నెం.45 కలిగిన సగం పూర్తయిన విల్లా యావత్తు, **విల్లా నెం. 45 సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.46, దక్షిణం: ప్లాట్ నెం.44, తూర్పు: ప్లాట్ నెం.40, పడమర: రోడ్.

తేదీ: 03-11-2024,
ప్రదేశం: సంగారెడ్డి.

సం/- అధీకృత అధికారి,
కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ

స్ట్రెస్ట్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్

స్ట్రెస్ట్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ 3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500001, ఇమెయిల్: ubin0812048@unionbankofindia.bank, టెలిఫోన్: 7045811220, 7981677995

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ రూల్ 8(6) మరియు 9(1) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ప్రకటన. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం దిగువ తెలియజేయబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 29.11.2024న మ.12.00 గం.నుండి సా.5.00 గం.మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడగింపులతో)

బ్రాంచి: ద్వారకాపురి కాలనీ, సోమాజిగూడ, హైదరాబాద్ (భాత ఇప్పుడు స్ట్రెస్ట్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్‌కు బదిలీ చేయబడినది)

రుణగ్రహీత, సహ-దరఖాస్తుదారు మరియు హామీదారు పేరు మరియు చిరునామా:

రుణగ్రహీత: మెసర్స్ వైష్ణవి ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ (గతంలో TNR ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని రిజొల్యూషన్ ప్రొఫెషనల్, CA వేణుగోపాల్ కాస్ప, 717, బర్నలిస్ట్ కాలని, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. డైరెక్టర్లు/ కో-ఆబ్లిగెంట్స్/ హామీదారులు/ తనఖాదారులు: 1. శ్రీ తమ్మినేడి గంగాధర్ రావు (సస్పెండెడ్ MD & హామీదారు), తండ్రి టి.నాగేశ్వర్ రావు, ఫ్లాట్ నెం.ఎ-2, నివాసం: నెం.8-2-674/బి/2/23ఎ/15ఎ, ల్యాండ్‌మార్క్ ఎన్‌క్లేవ్, హ్యాపి వ్యాలి, రోడ్ నెం.13ఎ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. 2. శ్రీ వివి.సుబ్బారావు (సస్పెండెడ్ డైరెక్టర్ & హామీదారు), తండ్రి వీర రాఘవులు, ఇం.నెం.42/293/1, ప్లాట్ నెం.29, ఫ్లాట్ నెం.101, బాలాజి నివాస్, మారుతి నగర్, మౌలాలి, ఇసిఐఎల్ పోస్ట్, హైదరాబాద్-500062, తెలంగాణ. 3. శ్రీ కె.అజయ్ కుమార్ (సస్పెండెడ్ డైరెక్టర్ & హామీదారు), తండ్రి కాకర్లపూడి తిరుపతి రాజు, 6-3-597, ఫ్లాట్ నెం.101, ఇందిరా హైట్స్, వెంకట రమణ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004, తెలంగాణ. 4.శ్రీ వి.శ్రీ రామ్ నాయుడు (హామీదారు)తండ్రి వి.కె.రామస్వామి, ఇం.నెం.8-2-469, ఫ్లాట్‌నెం.బి-1, స్నేహ ఎన్‌క్లేవ్, రోడ్ నెం.5, బంజారాహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ. 5. శ్రీమతి కె.విజయ లక్ష్మి (హామీదారు) తండ్రి కె.శ్రీనివాస రావు భర్త శ్రీ రాంబాబు, ఇం.నెం.7-1-29/బి/13, విద్యుత్ టవర్స్-II ఎదురుగా, లీలానగర్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, తెలంగాణ. 6. శ్రీ జి.ఎన్.ఉదయ్ కుమార్ (హామీదారు) తండ్రి శ్రీ జి.కె.నంద గోపాల్, నివాసం: 27-16-22/5, ఫ్లాట్ నెం.43, శ్రీకృష్ణ నగర్, సఫిల్‌గూడ, హైదరాబాద్-500056,తెలంగాణ. 7. శ్రీమతి తమ్మినేడి క్రిష్ణ కుమారి (హామీదారు) తండ్రి శ్రీ వీర రాఘవులు భర్త తమ్మినేడి గంగాధర్ రావు, ఫ్లాట్ నెం.ఎ-2, నివాసం: నెం.8-2-674/బి/2/23ఎ/15ఎ, ల్యాండ్‌మార్క్ ఎన్‌క్లేవ్, హ్యాపి వ్యాలి, రోడ్ నెం.13ఎ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.

డిమాండ్ నోటీస్ తేది: 29.11.2016 **స్వాధీనత ప్రకటన తేది: 20.04.2017**

సెక్యూర్డ్ స్థిరాస్తిని విక్రయించి రాబట్టుకోవల్సిన సెక్యూర్డ్ రుణం: 30.09.2024 నాటికి రూ.111,95,29,698.84 (ఒక వంద పదకొండు కోట్ల తొంబై ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల తొంబై ఎనిమిది రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులతో. (29.11.2016 తేదీనాటి డిమాండ్ నోటీస్ ప్రకారం 31.10.2016 నాటికి బకాయి మొత్తం రూ.46,93,76,000/- (నలభై ఆరు కోట్ల తొంబై మూడు వేల డెబ్భై ఆరు వేల రూపాయలు మాత్రమే + దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులతో మరియు రూ.1045.61 లక్షల మొత్తానికి లైవ్ బ్యాంక్ గ్యారంటీలు తెలియజేయబడినది, వారి ఇన్వోకేషన్ సందర్భంలో సదరు మొత్తంను కైయి చేయుటకు బ్యాంకుకు హక్కు కలదు)

విక్రయించబడు సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ: ఆస్తి 1: వి కె శ్రీరాం నాయుడు తండ్రి వి.కె.రామస్వామికి చెందిన, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్, GHMC మరియు శేరిలింగంపల్లి మండలం, మాధాపూర్ గ్రామం వద్ద గల, సర్వే నెం.31 నుండి 36పై ప్లాట్ నెం.22పై నెం.1-89/ఎ/1/22 కలిగిన ఇంటిపై 619 చ.గజాలు మొత్తం విస్తీర్ణంలో 495.20 చ.గజాలలో 247.6 చ.గజాలు భూమి అవిభాజ్య వాటా మొత్తం, ఒక్కొక్కటి 61.9 చ.గజాలలో 30.95 చ.గజాలు విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో సహా, స్టిల్ట్‌లో పార్కింగ్ స్లాట్‌తో సహా, 12,080 చ.అ. విస్తీర్ణం మొత్తం బిల్టప్ ఏరియాలో 6040 చ.అ.విస్తీర్ణం మెసర్స్ సాయి బాలాజి రెసిడెన్సీగా పేరొందిన రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.101లో అవిభాజ్య వాటాలో సగం యావత్తు, సరిహద్దులు: ఫ్లాట్ నెం.101 (1507 చ.అ.లలో 753.5 చ.అ. విస్తీర్ణం) సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: లిఫ్ట్, కారిడార్ మరియు ఫ్లాట్ నెం.102.

రిజర్వు ధర: రూ. 85,14,000/- బయానా: రూ.8,51,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 85,140/-

ఆస్తి 2: వి కె శ్రీరాం నాయుడు తండ్రి వి.కె.రామస్వామికి చెందిన, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్, GHMC మరియు శేరిలింగంపల్లి మండలం, మాధాపూర్ గ్రామం వద్ద గల, సర్వే నెం.31 నుండి 36పై ప్లాట్ నెం.22పై నెం.1-89/ఎ/1/22 కలిగిన ఇంటిపై 619 చ.గజాలు మొత్తం విస్తీర్ణంలో 495.20 చ.గజాలలో 247.6 చ.గజాలు భూమి అవిభాజ్య వాటా మొత్తం, ఒక్కొక్కటి 61.9 చ.గజాలలో 30.95 చ.గజాలు విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో సహా, స్టిల్ట్‌లో పార్కింగ్ స్లాట్‌తో సహా, 12,080 చ.అ. విస్తీర్ణం మొత్తం బిల్టప్ ఏరియాలో 6040 చ.అ.విస్తీర్ణం మెసర్స్ సాయి బాలాజి రెసిడెన్సీగా పేరొందిన రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.102లో అవిభాజ్య వాటాలో సగం యావత్తు, సరిహద్దులు: ఫ్లాట్ నెం.102 (1513 చ.అ.లలో 756.5 చ.అ. విస్తీర్ణం) సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: లిఫ్ట్, కారిడార్ మరియు ఫ్లాట్ నెం.101, పడమర: ఖాళీ.

రిజర్వు ధర: రూ. 85,49,000/- బయానా: రూ.8,54,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 85,490/-

ఆస్తి 3: వి కె శ్రీరాం నాయుడు తండ్రి వి.కె.రామస్వామికి చెందిన, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్, GHMC మరియు శేరిలింగంపల్లి మండలం, మాధాపూర్ గ్రామం వద్ద గల, సర్వే నెం.31 నుండి 36పై ప్లాట్ నెం.22పై నెం.1-89/ఎ/8/1/22 కలిగిన ఇంటిపై 619 చ.గజాలు మొత్తం విస్తీర్ణంలో 495.20 చ.గజాలలో 247.6 చ.గజాలు భూమి అవిభాజ్య వాటా మొత్తం, ఒక్కొక్కటి 61.9 చ.గజాలలో 30.95 చ.గజాలు విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో సహా, స్టిల్ట్‌లో పార్కింగ్ స్లాట్‌తో సహా, 12,080 చ.అ. విస్తీర్ణం మొత్తం బిల్టప్ ఏరియాలో 6040 చ.అ.విస్తీర్ణం మెసర్స్ సాయి బాలాజి రెసిడెన్సీగా పేరొందిన రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.301లో అవిభాజ్య వాటాలో సగం యావత్తు, సరిహద్దులు: ఫ్లాట్ నెం.301 (1507 చ.అ.లలో 753.5 చ.అ. విస్తీర్ణం) సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ,